కలెక్టరేట్ వద్ద వంటావార్పుతో నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

ఎస్ఎస్ఏ ఉద్యోగుల వంటావార్పు

20వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 29 : సమగ్ర శిక్షా ఉద్యోగులను (ఎస్ఎస్ఏ) రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20 రోజుకు చేరాయి. ఆదివారం దీక్ష శిబిరం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు వంటావార్పు నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా హైకోర్టు అడ్వకేట్ సాధిక్ అలీ, ఎస్ఎస్ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరామ్, సీఆర్పీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సహదేవ్ హాజరై మాట్లాడారు. ఎస్ఎస్ఏ ఉద్యోగ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు కోరారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించాలని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బైరగోని దయాకర్‌గౌడ్, కోశాధికారి గోలి రవీందర్‌రెడ్డి, శ్రీలత, భాగ్య, వెంకటేశ్వర్లు, నరేశ్, రొయ్యల రాజు, రమ్య, అన్నపూర్ణ, రాధిక, మహాలక్ష్మి, సునీత, రాణి, సోని, దీనామణి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బెలిదె వెంకన్న

సేకరించిన ధాన్యం 90 వేల మెట్రిక్ టన్నులు

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న

చిల్పూరు, డిసెంబర్ 29 : ఈ వానకాలం సీజన్‌లో జిల్లాలో 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న అన్నారు. మండలంలోని పలగుట్ట శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన రైస్ మిల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ధాన్యం సేకరణ దాదాపు పూర్తయిందన్నారు. గత సంవత్సరం 84 వేల మెట్రిక్ టన్నులు సేకరించగా, ఈ సంవత్సరం 90 వేల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. రైతులు పండిస్తున్న ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల్లో రైతులు విక్రయించి లబ్ధి పొందాలని ఆయన కోరారు. యాసంగి సీజన్‌లోనూ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి లబ్ధి పొందాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని చిల్పూరు గుట్ట బుగులు వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన డైరెక్టర్ గోలి రాజశేఖర్, బెలిదె సతీశ్, బజ్జూరి మణికాంత్, గోలి సంతోష్, జొన్నల రాజేశ్వరరావు, సోమ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కార్యదర్శిగా కనకారెడ్డి ఎన్నిక

జనగామ చౌరస్తా, డిసెంబర్ 29 : సీపీఎం జిల్లా కార్యదర్శిగా మూడోసారి మోకు కనకారెడ్డి ఎన్నికయ్యారు. స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఈ నెల 27, 28 తేదీల్లో సీపీఎం జిల్లా 3వ మహాసభలు జరిగాయి. జిల్లా కార్యదర్శిగా కనకారెడ్డిని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, రాపర్తి సోమయ్య, సింగారపు రమేశ్, బొట్ల శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులకు రేషన్‌కార్డులు పంపిణీ చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

LOSTS DOCUMENTS

My name is **Narravula Kiran S/o Venkateshwarlu,** R/o Incherupally, Venkatapur Mandal, Mulugu District. I lost my land Regd. Documents Gift Deed No. **5095/2016** While Travelling from Kesamudram (Stn.) to Korukondapally on my bike, so if found Please let me know Contact Number:
9705403712

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఊరూ.. వాడా మద్యం అమ్మకాలే..

- బెల్ట్‌షాపుల్లోనే గుడుంబా ప్యాకెట్లు
- జిల్లాలో ఏరులైపారుతున్న మద్యం
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

ఓ గ్రామంలోని బెల్ట్‌షాపులో మద్యం ప్రియులు

జనగామ, డిసెంబర్ 29 (నమస్తే తెలంగాణ) : 'బీరు..బ్రాందీ..విస్కీ..గుడుంబా..పేరేదైనా..ఎవరికీ ఏ బ్రాండ్ కావాలన్నా ఆల్ ఇన్ వన్ ఇప్పుడు ఇప్పుడు దొరికేది ఒక్క బెల్ట్ షాపులోనేజ ఊరూరా.. వాడవాడలా మద్యం అందుబాటులోకి వచ్చింది'. మేం అధికారంలోకి వస్తే మార్పు తీసుకొస్తాం.. గ్రామాలు, తండాల్లో బెల్ట్‌షాపులు లేకుండా ఒక్కొక్కరి బెల్ట్ తీస్తామని ఎన్నికల ముందు ఊదరగొట్టిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు గద్దెనెక్కిన తర్వాత ఆ ఊసెత్తడం లేదు. గ్రామాలు, తం డాల్లో విచ్చలవిడిగా గుడుంబా తయారీ, యథేచ్ఛగా బెల్ట్ షాపుల దందా సాగుతుంటే అడ్డుకోవాల్సిన ఎక్సైజ్‌శాఖ అధికారులు ఆ డ్యూటీ మాది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అనధికారికంగా వాటిని నడుపుకునేందు కు లైసెన్స్‌లు ఇచ్చినట్లు అక్రమ తయారీదారులు రెచ్చిపోతున్నారు. గ్రామాలు, తండాల్లో గుడుంబా తయారీ, బెల్ట్ షాపుల నిర్వాహణ తెరవెనక అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన చోటామోటా నాయకులు అధికారుల వద్ద పైరవీ చేసి వారం..వారం..నెలనెలా మామూళ్లు సర్దుబాటు చేస్తుండటంతో ఎక్సైజ్ యంత్రాంగం బెల్ట్ జోలికి వెళ్లడంలేదనే ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గుడుంబా తయారీ, అమ్మకాలపై ఆధారపడిన కుటుంబాలను గుర్తించి వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక పథకాన్ని తెచ్చి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంతో వారికి భరోసా లభించింది. ఫలితంగా అప్పట్లో గుడుంబా తయారీ దాదాపు నిలిచిపోవడంతో మద్యం అమ్మకాలు పెరగడంతో సర్కారుకు పెద్దఎత్తున ఆదాయం సమకూరింది.

ఊరూ..వాడ బెల్ట్‌షాపులే..

నిరుపేదలు, దినసరి కూలీల ఆరోగ్యం ప్రభావం పడి ఆయా కుటుంబాలను గుడుంబా మహమ్మారి చిదిమేస్తుంటే.. బెల్ట్‌షాపులు మాత్రం పేద, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక స్థితిని తల్లకిందులు చేస్తున్నది. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎమ్మార్పీ కంటే అదనపు ధరలకు మద్యం విక్రయిస్తూ జేబులు గుల్ల చేస్తున్నారు. ఇది వరకు గ్రామాల్లో రాత్రిపూట అమ్మకాలు జరిగితే ఇప్పుడు బార్లు, వైన్‌షాపులను తలపించేలా సిట్టింగ్‌లతో అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా బెల్ట్ తలుపులు బార్లా తెరుస్తున్నారు. జిల్లాలో 47 మద్యం షాపులు, ఐదు బార్లు ఉంటే మద్యం, బీర్ల అమ్మకాలపై ప్రతీ రోజూ సుమారు రూ.1.45 కోట్ల మేరకు అమ్మకాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది. వీటికి ధీటుగా అన్నట్లు జిల్లాలో అనధికారికంగా దాదాపు 1500 బెల్ట్ దుకాణాలు నడుస్తున్నట్లు తెలుస్తున్నది. బార్లు, వైన్ షాపులు అందుబాటులో ఉండే జిల్లా కేంద్రంలో సైతం విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ దుకాణాల్లో సైతం రోజూ లక్షలాది రూపాలయ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగుతున్నది. వైన్ షాపుల నిర్వాహకులు బల్క్‌గా తీసుకునే బెల్ట్ దుకాణదారులకు క్వార్టర్ సీసాపై ఎమ్మార్పీ కంటే రూ.10 నుంచి రూ.15 వరకు అదనంగా వసూలు చేస్తుంటే దీనిపై మరో రూ.20 అదనంగా పెంచి బెల్ట్ షాపుల్లో మద్యం అమ్ముతున్నారు. ఓసీ క్వార్టర్ ఎమ్మార్పీ రూ.150 ఉంటే.. బెల్ట్‌షాపులో రూ.1.90కి అమ్ముతున్నారు.

మళ్లీ గుడుంబా బట్టీలు..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే జనగామ జిల్లాలో బెల్ట్ దుకాణాలు తెరుచుకోగా, మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. ఎక్సైజ్‌శాఖ అధికారుల నిర్వాకం వల్ల పాత బట్టీలకు తోడు కొత్త బట్టీలు పెట్టుకున్నారు. బెల్ట్‌షాపుల్లో ఎక్కువ ధర పలికే తక్కువ మత్తు ఇచ్చే మద్యం కొనలేక.. తక్కువ ధరకు ఎక్కువ కిక్కు ఇచ్చే గుడుంబాకు బానిసవుతున్న యువత సంఖ్య పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. జిల్లాలో నూరు శాతం గుడుంబా నిర్మూలించామని గొప్పలు చెబుతున్న ఎక్సైజ్‌శాఖ మామూళ్ల మత్తులో తండాల్లో గుడుంబా.. గ్రామాల్లో వాడవాడలా దర్శనమిస్తున్న బెల్ట్‌షాపులు కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీలో చేయి తిరిగిన కొందరు వరంగల్ నగరం, జనగామ, భువనగిరి పట్టణాల నుంచి నల్ల, తెల్ల బెల్లం, పటిక తెచ్చి మళ్లీ తయారీ కేంద్రాలను తెరిచారు. ప్రధానంగా జిల్లాలోని తరిగొప్పుల, నర్మెట, చిల్పూరు మండలాలు సహా పక్కనే ఉన్న సిద్దిపేట జిల్లా పరిధిలోని దూళ్మిట్ట మండలాల్లోని గిరిజన తండాల్లో తయారీ కేంద్రాలు వెలిసి అక్కడి నుంచి రాత్రికిరాత్రి ప్రధాన గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. గతంలో నల్లబెల్లం, పటిక అమ్మకాలు నిలిచిపోయి..పండుగలకు, పబ్బాలకు ఇంట్లో పిండివంటల కోసం అవసరం పడితే కూడా కిరాణం దుకాణాల్లో సైతం బెల్లం దొరికేది కాదు. కానీ ఏడాది కాలంగా నల్ల బెల్లం, పటిక అమ్మకాలు ఊపందుకున్నాయి. జిల్లా కేంద్రం సహా సమీప పట్టణ కేంద్రాల్లో నుంచి బెల్లం, పటిక విచ్చలవిడిగా రవాణా అవుతున్నా ఎక్సైజ్‌శాఖ అడ్డుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా కృషి చేయాలి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 29 : సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా సభ్యులు కృషి చేసినప్పుడే గమ్యాన్ని చేరుకుంటామని, ఐక్యతతోనే జాతి మనుగడ ముడిపడి ఉందని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా శ్రీకామాక్షీ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం హనుమకొండలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు గుగ్గిళ్ల శశిరేఖ అధ్యక్షతన, ప్రధాన సలహాదారులు, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణ మాచార్యులు సమన్వయంతో నిర్వహించిన సమావేశంలో సిరికొండ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత కాలంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదన్నారు. జాతి ఔన్నత్యాన్ని నిలబెట్టడమే పరమావధిగా రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి, హైకోర్టు న్యాయవాది పెందోట శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మీ రామాచారి, కోశాధికారి దంతోజు యశోద, అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ, కోశాధికారి నీలోజు అరుణ, సహాయ కార్యదర్శి పెందోట రమాదేవి, ఉపాధ్యక్షులు చెంగెల్లి హేమలత, కర్ణకంటి భారతి, కొత్తగట్టు మనోహర, దుద్దుకూరి పుష్పలీల, కొక్కొండ అమల, కార్యదర్శులు వంగల కల్పన, మడుపు మంజుల, మట్టెవాడ ఉమా మహేశ్వరి, కార్యవర్గ సభ్యులు కజాంపురం అశ్విని, చిలుకూరి రజిని, గుంటోజు పావని, శ్రీరామోజు నాగరాణి, మహారాజ సుజాత, సంస్థ సలహాదారులు, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట సురేశ్‌కుమార్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు పెందోట చక్రపాణి, వీణవంక సదానందం, రాష్ట్ర సంఘం కార్యదర్శి నీలోజు శ్రీనివాస్, వరంగల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షుడు బండ్లోజు నరసింహాచారి, రాష్ట్ర సంఘం కార్యదర్శి, ఉమ్మడి జిల్లా వోపా వర్కింగ్ ప్రెసిడెంట్ పొడిచెట్టి విష్ణువర్ధన్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగసోమేశ్వరాచారి, గాజోజు రాధ, కార్యదర్శి సుంకోజు లక్ష్మీ, సంస్థ ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల ధ్యేయం

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సాయన్న

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

రఘునాథపల్లి, డిసెంబర్ 29: దోపిడీ లేని సమసమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల ధ్యేయమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అన్నారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లవుతున్న సందర్భంగా శతసంతోత్సవాలను శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. బస్ స్టాండ్ ఆవరణలో పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. ఆది సాయన్న మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పెత్తందార్లకు వ్యతిరేకంగా దున్నేవారికి భూమి పంచాలని కోరుతూ వేలాది ఎకరాలను పేదలకు అందించిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. కులాలు, మతాలకతీతంగా వ్యతిరేకంగా సమాజంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని పాలకులపై పోరాడుతున్నట్లు ఆయన వివరించారు. నేడు దేశంలో మతోన్మాదాన్ని పెంచిపోషిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలపై ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, బిర్రు నగేశ్, నరసయ్య, యాదయ్య, శంకర్, తోటకూరి ఐలయ్య, గిరి, మహేశ్, అంజమ్మ పాల్గొన్నారు.

టెన్నీస్, వాలీబాల్ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

జనగామ చౌరస్తా, డిసెంబర్ 29 : వారణాసిలో ఈ నెల 31 నుంచి జనవరి 1, 2 తేదీ వరకు నిర్వహించే జాతీయ స్థాయి టెన్నీస్ వాలీబాల్ పోటీలకు జనగామ జిల్లా నుంచి వెళ్తున్న క్రీడాకారులకు ఆదివారం ఏసీపీ పార్థసారథి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభకనబర్చి కీర్తి, ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. భవిష్యత్‌లోనూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తేజావత్ మోహన్ నాయక్, పెటా జిల్లా ప్రధాన కార్యదర్శి పోగుల నరేందర్‌గౌడ్, సురేశ్, గణేశ్, కిరణ్, నర్సింహ, బ్రహ్మం, సురేందర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

రఘునాథపల్లి, డిసెంబర్ 29: నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బాంజీపేటకు చెందిన బొంత శ్రీకాంత్ ఎలాంటి అనుమతులు లేకుండా వాగు నుంచి ఆదివారం ఇసుకను తరలిస్తున్నాడనే సమచారం మేరకు పోలీసులు తనిఖీ చేశారు. ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

హోరాహోరీగా ఆర్యవైశ్య సంఘం మండల ఎన్నికలు

యుగంధర్

జఫర్‌గఢ్, డిసెంబర్ 29 : మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి. స్థానిక వైశ్య సంఘం హాలులో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మొత్తం 199 ఓట్లు ఉండగా, అధ్యక్ష పదవికి అంచూరి యుగంధర్, బజ్జూరి మణికాంత్ పోటీ పడ్డారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది. మొత్తం 176 ఓట్లు పోలయ్యాయి. అంచూరి యుగంధర్‌కు 89, బజ్జూరు మనకాంత్‌కు 87 ఓట్లు లభించాయని ఎన్నికల అధికారి మాధవి శెట్టి వరూధిని తెలిపారు. రెండు ఓట్ల ఆధిక్యంతో అంచూరి యుగంధర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు వారు ఫలితాల అనంతరం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు గన్ను నర్సింలు, బెజగం భిక్షపతి, గంగిశెట్టి అనూజ, జిల్లా యూత్ అధ్యక్షుడు గజ్జి సంతోష్‌కుమార్ , గందె లిరిల్ కుమార్, గంద సోమన్న, శ్రవణ్ కుమార్, పడకంటి రవీందర్, సరాబు అంజనేయులు, శెట్టి వేణుగోపాల్, బెజగాం లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి సంక్షేమ పథకాలు అందించాలి

ప్రొఫెసర్ కంచ ఐలయ్య



రజక రిజర్వేషన్ సమితి మహాసభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కంచ ఐలయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 29 : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రొఫెసర్ కంచ ఐలయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి (టీఆర్ఆర్ఎస్) 3వ రాష్ట్ర మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కంచ ఐలయ్య మాట్లాడుతూ కోఠి మహిళా యూనివర్సిటీకి వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం రజకులకు గర్వకారణమని తెలిపారు. వరంగల్‌లో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్ట్‌కు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రపంచంలో తొలిసారి సొడుతో సబ్బును కనిపెట్టిన ఘనత రజకులకే దక్కుతుందని ఆయన కొనియాడారు. హైదరాబాద్‌లో రజక భవన్ కోసం ప్రభుత్వం 5 ఎకరాల స్థలంతో పాటు రూ.100 కోట్లు నిధులు మంజూరు చేయాలని ఐలయ్య డిమాండ్ చేశారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్న చాకలి, మంగలి, మాదిగ, మాల, గొల్ల, కుర్మ, పద్మశాలీల పిల్లలను వారి తల్లిదండ్రులు ఇంగ్లిష్ మీడియంలో చదివించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నార్త్ ఇండియాలో మా దిరిగా రాష్ట్రంలో కూడా రజకులకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. నేషనల్ దోబీ రిజర్వేషన్ సంఘ్ (ఎన్డీఆర్ఎస్) జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున మాట్లాడుతూ రజకుల న్యాయమైన డిమాండ్లను ప్రభు త్వం పరిష్కరించాలని కోరారు. రజకులు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో రంగా ల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఏదునూరి గ ట్టేశం, ఉల్లెంగుల యా దగిరి, టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు కొల్లూరు సాంబమూర్తి, యూత్ అధ్యక్షుడు రాయరాకుల మొగిలి, గుడివాడ రామ్మోహన్, కంభంపాటి రాంబాబు, ఎల్లప్ప, ముత్యాల నర్సింగ్, సాంబరాజు దివ్య, జిల్లా అధ్యక్షుడు ఏదునూరి నరేశ్, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఉల్లెంగుల నవ్యశ్రీ నర్సింగ్, కొన్నె ఉపేందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

గాయపడిన మధు

భీమదేవరపల్లి, డిసెంబర్ 29 : సిద్దిపేట –హనుమకొండ ప్రధాన రహదారిపై గట్లనర్సింగాపూర్ సమీపంలో ఆదివారం రాత్రి ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. జనగామ జిల్లా చిల్పూరు మండలం వెంకటాద్రిపేట గ్రామానికి చెందిన కందుల మధు ద్విచక్రవాహనంపై వెళుతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో మధుకు తీవ్ర గాయాలు కాగా, 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు అతడికి చికిత్స చేశారు. అతడి రెండుకాళ్లు, చేయి విరగడంతోపాటు తలకు గాయమై తీవ్ర రక్తస్రావమైంది. అత్యవసర చికిత్స నిమిత్తం మధును వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు తెలిపారు.

నేడు రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీల ఫైనల్స్

హోరా హోరీగా క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడిన క్రీడాకారులు

కబడ్డీలో తలపడుతున్న జనగామ–హనుమకొండ జట్లు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 29 : జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ స్కూల్ గ్రౌండ్‌లో 50వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ కబడ్డీ పోటీలు సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆదివారం జరిగిన క్వార్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో క్రీడాకారులు హోరా హోరీగా తలపడ్డారు. హనుమకొండ వర్సెస్ జనగామ జిల్లా కబడ్డీ జట్ల మధ్య పోటీ రసవత్తరంగా కొనసాగింది. రెండు పాయింట్ల తేడాతో హనుమకొండ జట్టు జనగామపై విజయం సాధించింది. నాగర్ కర్నూల్, హనుమకొండ, సంగారెడ్డి, నారాయణపేట్ జిల్లాల జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. ఇందులో గెలుపొందిన టీమ్‌లకు ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ వై కుమార్‌గౌడ్, అధ్యక్షుడు పోగుల సారంగపాణి, కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఏదునూరి ఉప్పలయ్య, మెంబర్ మంద రమేశ్, పీడీలు తోటకూరి వెంకటేశ్వర్లు, పోగుల నరేందర్, పాలకుర్తి శ్రీకాంత్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో క్రీడాకారులు

సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రాజమహేంద్రనాయక్

డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేయాలి : డీస